## సంపాదకీయం

గురువారం 14-11-2024

# బజారుభాషపై తిరగబడాల్సిందే !

రాజకీయ నాయకులు ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. దిగజారుడు భాషను ప్రయోగించి, రాజకీయాలను పూర్తిగా కలుషితం చేస్తున్నారు. ఎప్పుడు ఎలా మాట్లాడాలన్న హుందాతనం లేకుండా పోయింది. బహిరంగ సభల్లోనూ బజారు భాష వాడుతున్నారు. వాడూ, వీడూ..లుచ్చా లఫంగా లాంటి పదాలు ఉపయోగిస్తున్నారు. వారే కాకుండా వారి అనుచరగణం కూడా సోషల్ మీడియా వేదికగా జుగుప్సాకరంగా వ్యవహరిస్తుననారు. హద్దూపద్దూ లేకుండా పోతోంది. ఈ క్రమంలో ప్రజలు ఇలాంటి వారిపై తిరగబడాలి. అలా మాట్లాడుతున్నప్పుడు ఎవ్వరైనా సరే నిలదీయం నేర్చుకోవాలి. పరస్పర విమర్శలతో ప్రజలను, సమస్యలను పక్కదారి పట్టించే కొత్త ఎత్తుగడ నేర్చుకున్నారు. తమ అవినీతి బయటపడకుండా చూసుకుంటున్నారు. గత పదేళ్ల కెసిఆర్ కుటుంబ పాలనలో ఎన్నో అవినీతి అక్రమాలు జోరుగా సాగాయి. ప్రజాధనం లూటీ అయ్యింది. విచారణు సాగుతున్నాయి. ఇందులో ఏ ఒక్కదానికీ సమాధానం లేదు. కానీ కెటిఆర్ లాంటి వారు బజారుభాషతో విమర్శలు గుప్పిస్తున్నారు. అవినీతి అంటూ రంకెలు వేస్తున్నారు. తానేమీ తక్కువ కాదన్నట్లుగా సిఎం రేవంత్ కూడా అలాంటి భాషనే వాడుతున్నారు. ఇలా ఎవరు వాడినా తప్పే. ఎపిలో జగన్ కూడా అలాగే అలవాటు చేసుకున్నారు. ఐదేళ్లపాటు కెసిఆర్ బాటలో రాష్ట్రాన్ని లూటీ చేశారు. అభివృద్ధిని పక్కన పెట్టి ప్రజల సొమ్ముతో సోకులు చేసుకున్నారు. ఇకపోతే ఈ రెండు పార్టీలకు చెందిన సోషల్ మీడియా ఉన్మాదులు మరింతగా రెచ్చిపోతున్నా. నాగరిక సమాజం ఆమోదించని విధంగా భాషతో విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే తల్లీచెల్లికి తేడా లేకుండా విమర్శలకు దిగుతున్నారు. అంతెందుకు జగన్ సొంత చెల్లెలు షర్మిలను లక్ష్యంగాచేసుకుని వైసిపి సోషల్ మీడియా దుర్మార్గులు చేస్తున్న కామెంట్లు చూస్తే..అలాంటి వారిని బహిరంగంగా ఉరితీయడమే సరైనదన్న భావన వస్తోంది. ప్రముఖల ఇళ్లలోని ఆడవాళ్లను దూషించడానికి కూడా వెనకాడడం లేదు. జగన్ అధికారం లో ఉన్నా, విపక్షంలో ఉన్నా ఇదేతీరు కొనసాగుతోంది. ఉచ్చనీచాలు మరచి మహిళలను దారుణంగా కించపరుస్తున్న తీరుతో ఇప్పుడు ఎపిలో పోలీసులు కేసులు పెట్టి దొంగలను పట్టుకునే పనిలో పడ్డారు. జగన్ హయాంలో కావచ్చు, కెసిఆర్ హయాంలో కావచ్చు...అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇప్పుడు ఎపిలోకూటమి, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే బరితెగింపు కొనసాగింది. దీతో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీకి చెందిన సోషల్ మీడియా ఉన్మాదులపై వేట మొదలైంది. ఐదేళ్ల తన పాలనలో చేసిన దుర్మార్గాలను మరచిపోయి జగన్ ఇప్పుడు నీతి వ్యాఖ్యలు వల్లెవేస్తున్నారు. తెలంగాణలో కూడా సోషల్ మీడియాలో అసంబద్ధ ప్రచరాలపై ప్రభుత్వం కఠినంగానే ఉంటోంది. నిజానికి పార్టీలు ఏవైనా, వ్యక్తులు ఎవరైనా బజారుభాష మాట్లాడితే ముందుగా ప్రజలు నిలదీయాలి. కేసులు పెట్టాలి. అలా మాట్లాడిన వారిని బొక్కలో తోసేదాకా పోరాడాలి. ప్రభుత్వంలో ఉన్నవారు సైతం హుందాగా సంయమనంతో ఉండాలి. భాషను దుర్వినియోగం చేయడం సరికాదు. ఇకపోతే సోషల్ మీడియా వ్యవహారం ఇప్పుడు ఎపిని కుదిపేస్తోంది. ఇంతకాలం ఓపిక పట్టిన కూటమి ప్రభుత్వం మేల్కొంది, మెల్లాగా దగుల్బాజీ పనులు చేస్తున్న వారిని గుర్తించి కేసులు పెడుతోంది. వైసీపీ సోషల్ మీడియా పూర్వ ఇన్చార్జి సజ్జల భార్గవ్ రెడ్డి మంగళవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. గుడివాడ టూటౌన్ పోలీస్ స్టేషన్లో తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమంలో అభ్యంతరకర పోస్టులు పెట్టారని,సజ్జల భార్గవ్ రెడ్డి ఆదేశాలతో ఆ పోస్టులు పెట్టానని విచారణలో ఖాజాబాబా వెల్లడించారు. ఇకపోతే మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంతగడ్డ పులివెందులలో పోలీసులు వైసీపీ సోషల్ మీడియా సైకోల తీగలాగు తున్నారు. పోలీసులు వరుసగా వైసీపీ నేతలపై కేసులు నమోదు చేస్తున్నారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డితో పాటు వైసీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్లపై ఎస్సీ, ఎస్టీ కేసులను పోలీసులు నమోదు చేశారు. నిందితులు ఇద్దరి కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఇప్పటికే సజ్జల భార్గవ్ రెడ్డి, అర్జున్ రెడ్డిలపై పులివెందుల పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. మరోవైపు ప్రభుత్వ ఆదేశాల మేరకు వైసీపీ సైకో ఫ్యాక్టరీపై ఉక్కుపాదం మోపేందుకు ఏపీ పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం సైబర్ నిపుణులతో స్పెషల్ టీమ్లను ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వ పెద్దలు, మహిళా మంత్రులు, వారి కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఫేక్ ఐడీలతో పోస్టులు పెట్టినా గుర్తించి పట్టుకునే విధంగా సాంకేతికతను వియోగిస్తున్నారు. అందుకు సంబంధించిన ప్రత్యేక టీమ్లను రంగంలోకి దింపారు. జిల్లాలోని రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలకు చెందిన సోషల్ మీడియా గ్రూపులపై నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే తప్పుడు ప్రచారం చేసిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, సానుభూతిపరులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. వైఎస్సార్సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీంద్రరెడ్డిని పోలీసులు మంగళవారం ఉదయం 5 గంటలకు కడప రెండో అదనపు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం రవీందర్రెడ్డికి జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. ఇవన్నీ ప్రస్తుతం కనిపిస్తున్న కేసులు. ఇక విదేశాల నుంచి తెలంగాణ నేతలపై పోస్టులు పెడుతున్న సంఘటనలు ఉన్నాయి. వీరిని కూడా బోనెక్కిస్తే తప్ప మార్గం లేదు. బజారు భాషను వాడినా, సోషల్ మీడియా వేదికగా ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి అదుపులోకి రాగలదు.

# కఠినంగా శిక్షించకుండ వదలబోం...



హైదరాబాద్,లగచర్ల ఘటన వెనక బిఆర్ఎస్ కుట్ర స్పష్టంగా ఉందని, అడ్డంగా దొరికి పోయారని కాంగ్రెస్ ఎంపిలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డిలు అన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయాలని పథకం ప్రకారం బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవిఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని చూపించాలనే డ్రామాలో భాగంగానే కొడంగల్ ఘటన చేశారని ఆరోపించారు.మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలే బీఆర్ఎస్ నేతలకు సరైన గుణపాఠం చెప్తారన్నారు. నిర్మాణాత్మక సూచనలు చేయకుండా దాడులకు పాల్పడటం సరైంది కాదన్నారు. కొడంగల్ ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తానే లేఖ రాస్తానని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు.కొడంగల్లో భూసేకరణపై వికారాబాద్ కలెక్టర్ గ్రామస్తులతో సమావేశం అయ్యేందుకు వెళ్లారని.. బీఆర్ఎస్ నేతల ఆదేశాలతో రైతుల ముసుగులో కలెక్టర్పై దాడి చేశారని.. దీనిపై అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత రాకపోవడంతో ఇలాంటి పనులు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యేకు నిమిషానిమిషానికి ఫోన్లు చేసి, మందు సేవించి కలెక్టర్పై దాడి చేశారన్నారు.ఇది సీఎం రేవంత్ రెడ్డిపై జరిగిన దాడి కాదని.. ప్రజాస్వామ్య పాలనపై జరిగిన దాడి అని తెలిపారు. కేసీఆర్ వైఫల్యాలపై కాంగ్రెస్ ఎప్పుడు హింస మార్గంలో పోరాటం చేయలేదని.. అహింస మార్గంలోనే తాము కేసీఆర్ పై పోరాడామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, కుటుంబ సభ్యుల మేలు కోసమే కేసీఆర్ పదేళ్లు ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. దాడి చేయించి, కేటీఆర్ ఢిల్లీకి వచ్చి బీజేపీ పెద్దలతో అంతకుముందే ఉన్న చీకటి ఒప్పందంలో భాగంగా గతంలో బీజేపీ సహకరించిన విషయాలను గుర్తుచేసి అమృత్ భారత్ స్కాం అంటూ పిర్యాదు చేయడానికి వచ్చారని అన్నారు. బీజేపీ నేతలను రెచ్చగొట్టి.. రేవంత్ రెడ్డిపై బురదజల్లే ప్రయత్నం చేశారని తెలిపారు. ఏ ప్రాజెక్టు పనులైన టెండర్లు పిలిచే పనులు అప్పగిస్తారని.. ఆధారాలుంటే సీబీఐకి ఇవ్వాలన్నారు. రేవంత్ రెడ్డి సొంత బావమరిది అంటూ కేటీఆర్ ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందుల ఉపేందర్ అమృత్ భారత్ పనుల్లో ఎలాంటి తప్పులు జరగలేదని చెప్తున్నారన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నది కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయడం లేదో సమాధానం చెప్పాలన్నారు. మోదీ, అమిత్ షా ఆదేశాల మేరకు పోటీకి దూరంగా ఉన్నారన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా కాకుండా శత్రువులుగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఌాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం అడ్డుకునేలా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు వ్యవహరిస్తు న్నారన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అని విరుచుకుపడ్డారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతికత బీఆర్ఎస్కు లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కలెక్టర్లను, ఎస్పీలను, ప్రభుత్వ ఉద్యోగులను కూలీవారిలా ట్రీట్ చేశారని.. తాము అధికారుల్లాగా ట్రీట్ చేస్తున్నామన్నారు. మధుసూదనాచారి, బీఆర్ఎస్ నేతలు దాడికి గురైన వాళ్ళను చూడకుండా, దాడిని చేసిన వారిని చూడటానికి వెళున్నారంటేనే ఆ పార్టీ వైఖరి ఏంటో స్పష్టం అవుతోందన్నారు. మహారాష్ట్ర ఎన్నికలకు రేవంత్ రెడ్డి డబ్బులు పంపిణీ చేస్తున్నారంటూ చేస్తున్న ఆరోపణలకు సాక్ష్యాలు బయటపెట్టాలని.. అంతేకాని ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడంసరికాదన్నారు.వికారాబాద్ దాడి ఘటనను కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్కుమార్ రెడ్డి ఖండించారు. కలెక్టర్, ఆర్డీవో స్థాయి అధికారులపై దాడులు దురదృష్టకరమని పేర్కొన్నారు. మంచి పనులు చేస్తున్న ప్రభుత్వాన్ని అడ్డుకునే యత్నం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. దాడిని ప్రోత్సహించిన వారంతా భారాస కార్యకర్తలుగా గుర్తించినట్లు వెల్లడించారు. కేటీఆర్.. తమ కార్యకర్తలను రెచ్చగొట్టి భూసేకరణ పక్రియను ఆపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో ఆయన ఏం సందేశం ఇవ్వాలనుకున్నారని ప్రశ్నించారు. అధికారులపై దాడికి పాల్పడ్డ కారకులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

# తప్పు చేసినవారిని ఎట్టి పరిస్థితుల్లో వదలం

అమరావతి,ఆంధ్రప్రదేశ్లో సోషల్ మీడియా పోస్టుల అంశం కాకరేపుతోంది. సోషల్ పోస్టుల అంశంపై వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీ నేతలపై ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఇదే అంశంపై టీడీపీ నేతలు స్పందించారు. దొంగే దొంగ అన్నట్టు ఉంది అని విరుచుకుపడ్డారు. వారే పోస్టులు చేసి, నెపం తమపై నెడుతున్నారని మండిపడ్డారు.అమరావతి: సోషల్ మీడియా పోస్టుల అంశంపై ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరింత హీటెక్కాయి. సోషల్ పోస్టులపై అధికార తెలుగుదేశం పార్టీపై వైసీపీ జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేసింది. ఇదే అంశంపై టీడీపీ నేతలు మీడియాతో మాట్లాడారు. దొంగే దొంగ అన్నట్టుంది అని విరుచుకుపడ్డారు. ఆ పార్టీ నేతలే తప్పు చేసి.. నెపంతో తమపై వేయడం సరికాదని సూచించారు. తప్పు చేసిన వారిని ఎవరిని పోలీసులు వదలరని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే, మాట్లాడితే అరెస్ట్ చేయడం లేదని గుర్తుచేశారు. మహిళలు అని కూడా చూడకుండా టార్గెట్ చేసి కామెంట్స్ చేశారని వివరించారు.

భుజాలు తడుముకున్నట్టు

'దొంగే దొంగ అన్నట్టు ఉంది. గుమ్మడికాయలు దొంగ భుజాలు తడుముకున్నట్టు వైసీపీ నేతల వైఖరి ఉంది. వైయస్ఆర్ సీపీ ఎంపీలు జాతీయ మానవ హక్కుల కమిషన్లో ఫిర్యాదు చేయడం చూస్తే నవ్వొస్తోంది. అసలు మానవ హక్కుల ఉల్లంఘన అర్థం వైసీపీ నేతలకు తెలుసా..? చట్టం ప్రకారమే కేసులు నమోదవడం, విడుదల కావడం జరుగుతుంది. ఇదే అంశం వాళ్ళు ఇచ్చిన ఫిర్యాదులో ఉంది. అమరావతిలో మహిళలను నడిరోడ్డుపై జుట్టు పట్టి లాగి చేసిన హింస మానవ హక్కుల ఉల్లంఘన కాదా..? డాక్టర్ సుధాకర్ మృతి మానవ హక్కుల




ఉల్లంఘన కాదా..? డాక్టర్పై పిచ్చివాడిగా ముద్ర వేసి హతమార్చడం మానవ హక్కుల ఉల్లంఘన కాదా అని' టీడీపీ ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

సొంత పార్టీ ఎంపీని అరెస్ట్ చేసి..

'సొంత పార్టీ ఎంపీని అరెస్టు చేసి, భౌతిక దాడికి దిగడం మానవ హక్కుల ఉల్లంఘన కాదా..? గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వేలాది మంది బాలికలు, మహిళలు కనిపించకుండా పోయారు. ఆ అంశంపై ఒక్కసారైనా నోరు మెదిపారా. సోషల్ మీడియా ముసుగులో వైసీపీ కార్యకర్తలు దుర్మార్గంగా వ్యవహరించారు. తప్పు చేసినవారిపై వ్యవస్థల్లో ఉన్న చట్టాల ప్రకారమే చర్యలు తీసుకుంటున్నాం. అంతే తప్ప.. గత ప్రభుత్వం మాదిరిగా వేధింపులు లేవు అని' టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరుమలగిరి జోష్ణ స్పష్టం చేశారు.

# ఉధృతం..'మహా'యుద్ధం



ముంబై:మరో వారం రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మహారాష్ట్రలో ప్రచారం వాడివేడిగా కొనసాగుతోంది. అధికార మహాయుతి కూటమి, విపక్ష మహావికాస్ అఘాడీల మధ్య పోరు నువ్వానేనా అన్నట్లుగా సాగుతోంది. మహాయుతి తరపున తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ కూడా రంగంలోకి దిగి, సుడిగాలి పర్యటనలు మొదలుపెట్టడంతో ఎన్నికల జోష్ అమాంతం పెరిగిపోయింది. కేవలం ప్రచారమే కాదు, పార్టీల మేనిఫెస్టోలు కూడా కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఒకే రోజు బిజెపి, మహావికాస్ అఘాడీ (ఎంవిఎ) విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికల్లో రకరకాల హామీలను గుప్పించాయి. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా 'సంకల్పపత్ర- 2024' పేరిట ఆవిష్కరించిన బిజెపి మేనిఫెస్టోలో రైతులు, నిరుద్యోగులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా హామీల వర్షం కురిపించారు.ఉద్యోగ నియామకాలతోపాటు ఏటా 10 లక్షల మందికి పదివేల రూపాయల చొప్పున ఉపకార వేతనాలు అందజేస్తామని కమలనాథులు నమ్మబలుకుతున్నారు. మహావికాస్ అఘాడీ 'మహారాష్ట్రనామా' పేరిట వెలువరించిన మేనిఫెస్టోలో మహిళల ఓట్లను గంపగుత్తగా కొల్లగొట్టే దిశగా రకరకాల హామీలను వండివార్చింది. 9- 16 ఏళ్ల మధ్య వయసున్న బాలికలకు గర్భాశయ ముఖద్వార కేన్సర్ నిరోధక టీకాలను ఉచితంగా అందజేస్తామని, నెలసరి సమయంలో ఉద్యోగినులకు రెండు ఐచ్ఛిక సెలవులు, రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామంటూ ఎంవిఎ అభయమిస్తోంది. మహారాష్ట్రలో ప్రధాన పార్టీలుగా చెలామణీ అవుతున్న శివసేన, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీల్లో చీలికలు రావడం గత మూడేళ్లలో జరిగిన కీలకమైన పరిణామాలుగా చెప్పుకోవచ్చు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే శివసేనను చీల్చి, వేరు కుంపటి పెట్టి అధికార పగ్గాలు చేపట్టగా, ఎన్సిపిని ఆ పార్టీ అధినేత శరద్ పవార్ మేనల్లుడు అజిత్ పవార్ నిలువునా చీల్చి అధికార కూటమిలో చేరారు. ఈ రెండు పరిణామాల కారణంగా ఓటర్లలో 'ఇండియా' కూటమి పట్ల సానుభూతి పెరిగింది. ఆ ప్రభావం మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో కనిపించింది కూడా.మొత్తం 48 స్థానాల్లో ఇండియా కూటమి 29 సీట్లను గెలుచుకోగా, ఎన్డిఎ 17 స్థానాలకు పరిమితమైంది. ఇదే ఊపును అసెంబ్లీ ఎన్నికల్లోనూ కొనసాగించాలని మహావికాస్ అఘాడీ పట్టుదలతో ఉంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో వెంట్రుకవాసి తేడాతో అధికారానికి దూరం కావడం కూడా 'ఇండియా' కూటమి నేతలను జాగృతం చేసింది. మళ్లీ అలాంటి పొరబాట్లు పునరావృతం కాకుండా ముందునుంచే జాగ్రత్త పడుతున్నారు. రాహుల్ గాంధీ, ఖర్గే, ప్రియాంక వంటి కాంగ్రెస్ అగ్రనేతలు ప్రచారాన్ని పరుగులెత్తిస్తున్నారు. అయితే, లోక్సభ ఎన్నికల్లో ఓటమి చెందినా, ఓట్ల శాతంలో మాత్రం 'ఇండియా' కూటమికి, తమకూ మధ్య పెద్ద తేడా లేదని, కాబట్టి ఈసారి విజయం తమదేనని ఎన్డిఎ నేతలు ధంకా బజాయిస్తున్నారు. పైగా లోక్సభ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకతను గమనించిన ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే అసెంబ్లీ ఎన్నికలకు తెర లేవడానికి ముందే అనేక సంక్షేమ పథకాలను ప్రకటించి, ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.షిండే తనకు వెన్నుపోటు పొడిచారంటూ శివసేన (యుబిటి) నేత ఉద్ధవ్ థాకరే, మేనల్లుడు చేసిన 'నమ్మకద్రోహా'న్ని శరద్ పవార్ విడమరచి చెప్పి ఓటర్ల సానుభూతి పొందడంలో విజయం సాధించారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ అదే సానుభూతి అస్త్రం పనిచేస్తుందో లేదో వేచిచూడాలి. తనకు ఇవే చివరి ఎన్నికలని శరద్ పవార్ చెప్పడం కూడా సానుభూతి పొందే యత్నమే. ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థికశక్తిగా ఎదగాలని ఉవ్విళ్లూరుతున్న భారతదేశం కల నెరవేరాలంటే ఆర్థిక రాజధాని ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న మహారాష్ట్రలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడటం ఎంతయినా అవసరం. గత ఐదేళ్లలో ముగ్గురు ముఖ్యమంత్రులు మారిన నేపథ్యంలో మహారాష్ట్రలో రాజకీయ సుస్థిరత కొడిగట్టిన దీపంలా మారింది. రెండు ప్రధాన పార్టీలు నిట్టనిలువునా చీలిపోయాయి. ఉపాధి లేమి, ధరల పెరుగుదల, రిజర్వేషన్ల కోసం మరాఠాల పోరాటం వంటివి రాష్ట్రాభివృద్ధికి పగ్గాలు వేస్తున్నాయి. దీనికితోడు అనేక ప్రాజెక్టులు గుజరాత్కు తరలిపోవడం కూడా రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై ప్రభావం చూపే అంశమే. ఈ నేపథ్యంలో నవంబర్ 20న ఓటర్లు ఇచ్చే తీర్పు మహారాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకం కానున్నదని చెప్పవచ్చు.

# పంతాలకు పోవద్దని సిఎంకు ఆనాడు చెప్పా

వికారాబాద్,ఫార్మాసిటీ విషయంలో పంతాలకు పోవద్దని గతంలోనే సీఎం రేవంత్రెడ్డికి తాను సూచించినట్లు భాజపా ఎంపీ డీకే అరుణ అన్నారు. భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరని అన్నారు. తమ జీవనాధారం పోతుందని ఆందోళనలో వారు ఉన్నారని అన్నారు. పట్టా భూముల జోలికి వెళ్లొద్దని హెచ్చరించినట్లు గుర్తు చేశారు. ఈ మేరకు వికారాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'ఫార్మాసిటీ మాకొద్దని గతంలో రైతులు ధర్నా చేశారు. రైతులకు మద్దతుగా నేను ధర్నాకు వెళ్లినప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చారు. ప్రాణాలు పోయినా సరే.. ఫార్మాసిటీ ఏర్పాటును అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఏవైనా పరిశ్రమలు పెట్టుకోమని రైతులు చెప్పారు. భూములు పోతే జీవనాధారాన్ని కోల్పోతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత ప్యాకేజీ ఇచ్చినా.. భూములు ఇవ్వబోమని ఆనాడే తేల్చి చెప్పారని డీకే అరుణ తెలిపారు.ఇదిలావుంటే కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మందిపోలీసులను గ్రామాల్లో మోహరించి అరెస్టు చేయడాన్ని భాజపా తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీకి చెందిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రైతులపై అక్రమ కేసులు సరికాదన్నారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీకోసం భూములు సేకరించినప్పుడు అప్పుడు ప్రతిపక్షంలో ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని ఆయన గుర్తు చేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చుక్కలు చూపిస్తున్న పాలకులు

హైదరాబాద్, ఆరుగాలం క ష్టపడి కష్టనష్టాలకోర్చి పంట పండిస్తే చివరిలో అమ్ముకునేందుకు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం ఏదైనా పంటలు అమ్ముకోవడం దుర్లభంగా మారుతోంది. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలంటూ ఊదరగొట్టారు. మిల్లర్లకు మద్దతుగానే నిలిచారు. ఇప్పుడు అదే పరిస్తితి ఉంది. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. వరి కావచ్చు, పత్తి, సోయా, కంది ఇలా ఏ పంటయినా రైతులు చిత్తవ్వాల్సిందే. వానాకాలంలో పంటలు బాగా పండి దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో ఈసారి చేసిన అప్పులైనా తీరుతాయని అనుకుంటున్న రైతులకు ఆశాభంగమే ఎదురవుతోంది. ఓ పక్క పంట చేతికొచ్చే సమయంలో అకాలవర్షాలు దెబ్బతీస్తుం టే..మరోపక్క మిల్లర్లు సిండికేట్గా మారి మద్దతు ధరకు మంగళం పాడుతున్నారు. మద్దతు ధరతో పాటు ఐదువందల రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం అంటున్నా రైతుకు మద్దతు దక్కడం లేదు. వరికోతలు ప్రారంభమైన తొలినాళ్ళలో సన్నరకం వడ్లు క్వింటా రూ. 2500 నుండి రూ. 2600 వరకు ధర పలికింది. కోతలు ముమ్మరంగా జరుగుతుండటం.. వందల ట్రాక్టర్లలో ధాన్యం మిల్లులకు వస్తుండటంతో మిల్లర్లు ఒక్కసారిగా ధరను తగ్గించేశారు. నల్లగొండ జిల్లా,మిర్యాలగూడ ప్రాంతంలోని మిల్లర్లు అంతా సిండికేట్గా మారి మిల్లులకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేయకుండా కృత్రిమ కొరత సృష్టిస్తూ మద్దతు ధరను తుంగలో తొక్కుతున్నారు. దీంతో ఆగ్రహించిన అన్నదాతలు రోడ్డెక్కారు. అయినా ప్రభుత్వ అధికారులు, మంత్రులు చర్యలకు దిగలేదు. మంత్రులు మాటలతోనే కాలం వెళ్లబుచ్చుతున్నారు. సన్నరకం వడ్లు మిల్లులకు ఇబ్బడిముబ్బడిగా వస్తుండటాన్ని ఆసరాగా తీసుకున్న మిల్లర్లు ధరను పడేశారు. ఇప్పుడు క్వింటా ధర కేవలం రూ. 2100 నుండి రూ. 2200 రూ పాయల వరకే పలుకుతోంది. అన్నదాతలు తప్పనిసరి స్థి తుల్లో వచ్చినకాడికి చాలు అన్నట్లుగా అమ్ముకుంటున్నారు. కానీ మిల్లర్లు అంతా ఒక్కటై అసలు కొనుగోళ్ళే నిలిపివేశారు. దీంతో వందల ట్రాక్టర్లు మిల్లుల ముందు బారులు తీరాయి. మిర్యాలగూడ మిల్లుల వద్ద ట్రాక్టర్లను రోడ్లపై పెట్టి ధర్నా చేశారు. నార్కట్పల్లి టు అద్దంకి.. మిర్యాలగూడ టు హుజూర్నగర్ రహదారిపై గంటపాటు రాస్తారోకో చేయడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించడంతో పాటు మద్దతు ధర పెట్టాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. అధికారులు, పోలీసులు అక్కడకు చేరుకోని రైతన్నలకు నచ్చచెప్పి రాస్తారోకో విరమింపజేశారు. అనంతరం మిల్లుల్లో ధా న్యం కొనుగోలు ప్రారంభించడంతోధర్నాను విరమించారు. నిజానికి ప్రభుత్వంలో ఎవరు ఉన్నా పక్కాగా ధాన్యం కొనుగోళ్లు సాగడం లేదు. తేమ శాతం 17లోపు ఉండాలనే నిబంధన పెట్టింది. సన్నధాన్యం కోసింది కోసినట్లుగానే పచ్చివడ్లు వస్తుండటంతో కొనుగోలు కేంద్రాల్లో వాటిని కొనుగోలు చేయడంలేదు. దీంతో అన్నదాతలు కొంతరేటు తక్కువైనా మిల్లులకు తరలించి అమ్ముకుంటున్నారు. ఇప్పటివరకు ఏఒక్క సెంటర్లో కూడా సన్నధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదు. కానీ అధికారులు ట్రక్షీట్లు మాయచేసి కొనుగోలు చేసినట్లుగా బోనస్ కొట్టేసే ప్రమాదం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఇకమరోవైపు పత్తి రైతులదీ ఇదే దారి. మద్దతు ధరలు దక్కడం లేదు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి కొనుగోళ్ల నిలిపివేతకు సంబంధించి కేంద్ర మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్, సీసీఐ సీఎండీకి లేఖ రాశాయి. పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అమలు చేస్తున్న అడ్డదిడ్డ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నాయి. ఈ సీజన్లో తెలంగాణలో రైతుల నుంచి పత్తి కొనుగోలుపై సీసీఐ ఎన్నడూ లేని విధంగా కొర్రీలు పెడుతున్నది. రెండు రోజుల క్రితం సీసీఐ తీసుకున్న నిర్ణయం ఇటు మిల్లులకు, అటు రైతులకు శరాఘాతంగా మారింది. మొన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 318 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేసేది. క్లస్టర్ల వారీగా విభజించి మొదటి మిల్లులో సామర్థ్యం మేరకు కొనుగోళ్లు పూర్తయిన తర్వాతే మరో మిల్లులో కొనుగోళ్లు ప్రారంభిస్తుంది. అప్పటి వరకు మిగిలిన మిల్లుల్లో ఎలాంటి కొనుగోళ్లు ఉండవు.ఈ విధం గా నల్గొండ జిల్లాలో మొత్తం 23 జిన్నింగ్ మిల్లులు ఉండగా కేవలం 7 మిల్లుల్లోనే కొనుగోళ్లు జరుగుతున్నాయి. దీంతో మిగిలిన మిల్లుల పరిధిలోని రైతులు ఈ ఏడు మిల్లులకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. తద్వారా రైతులపై రవాణా భారం పడుతున్నది. ఈ కొత్త విధానాన్ని ఎత్తేయాలని జిన్నింగ్ మిల్లులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. అయితే పత్తి కొనుగోలు భారం నుంచి తప్పించుకొనేందుకే సీసీఐ ఉన్నతాధికారులు ఇలాంటి కుట్రలు చేస్తున్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులు నష్టపోయినా పర్వాలేదు.. ప్రభుత్వానికి నష్టం రావొద్దనే విధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# అరెస్టులతో అడాయిని ఆపలేరు

హైదరాబాద్,అరెస్టులతో లగచర్ల లడాయిని ఆపలేరని, బెదిరింపులతో రైతులను భయపెట్టలేరని భారాసకార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో సోమవారం చోటుచేసుకున్న ఘటన నేపథ్యంలో జరిగిన అరెస్టులపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. అర్ధరాత్రి 300 మంది పోలీసులను పంపి రైతులను అరెస్ట్ చేస్తారా..? అని ప్రశ్నించారు. ౚతులను తీవ్రవాదులు అనుకుంటున్నారా? ఇదేనా ప్రజాస్వామ్య పాలన.. రైతు సంక్షేమ పాలన? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరు అమానుషమని ఆ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్రావు అన్నారు.

# కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీ

న్యూఢిల్లీ:దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. గత కొన్ని రోజులుగా ఇక్కడ వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంది. గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో నమోదవుతోంది. మంగళవారం ఉదయం కూడా గాలి నాణ్యత అధ్వానంగా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో గాలి నాణ్యత 355గా నమోదైంది. అశోక్ విహార్ వద్ద 367, ద్వారకా సెక్టార్ 8 వద్ద 390, డీటీయూ వద్ద 366, జహంగిరిపురిలో 417, లోధీ రోడ్డులో 313, ముండ్కాలో 404, నజఫ్‌గఢ్‌లో 355, నరేలాలో 356, ఆనంద్ విహార్‌లో 403, ప్రతాప్‌గంజ్‌లో 371, పూసాలో 320, ఆర్‌కే పురంలో 365, రోహిణిలో 415, షాదీపూర్‌లో 359, వివేక్ విహార్‌లో ఏక్యూఐ లెవల్స్ 385గా నమోదయ్యాయి. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో రాజధాని వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. శ్వాస తీసుకోవడం వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాజధానిలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరంగా మారుతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితికి దీర్ఘకాలిక పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. 'గత 25 ఏళ్లుగా ఢిల్లీలోనే ఉంటున్నాను. ఇటీవలే కాలంలో రాజధానిలో కాలుష్యం తీవ్రమవుతోంది. ప్రభుత్వం క్రాకర్స్‌పై మాత్రమే ప్రధానంగా దృష్టి పెడుతోంది. దీనికి ప్రధాన కారణం సమీప రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడమే' అని కర్తవ్య పథ్ వద్ద వరుణ్ అనే వ్యక్తి అన్నారు. మరో ఢిల్లీ నివాసి అంకిత్ సచ్‌దేవా మాట్లాడుతూ.. రాజధానిలో సౌకర్యాల కోసం ప్రభుత్వానికి పన్నులు కడుతున్నామన్నారు. అయినప్పటికీ ఈ పరిస్థితి ఉందన్నారు. నగరంలో కాలుష్య నివారణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్లు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

# రైతుల ఇష్ట ప్రకారమే భూసేకరణ జరగాలి

హైదరాబాద్,భూసేకరణ రైతుల ఇష్టప్రకారం జరగాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను గ్రామాల్లో మోహరించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కలెక్టర్, అధికారులపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని, అయితే రైతులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని వెల్లడించారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీ కోసం భూములు సేకరించినప్పుడు ఆ సమయంలో ప్రతిపక్షం లో ఉన్న ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిన అంశం గుర్తుచేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై దాడిని ఖండిస్తున్నామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. దుద్యాల ఘటన ఘటన వెనుక రాజకీయ కుట్ర ఉందని చెప్పారు. దాడి వెనుక ఎవరున్నా సహించేది లేదని చెప్పారు. ఘటనపై పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# సవాల్‌గా మారిన సర్వే..

హైదరాబాద్,కులగణన అంటూ ప్రభుత్వం.. అయితే అన్ని వివరాలు ఎందుకని ప్రజలు.. ఇలా తెలంగాణ సర్కార్ చేపట్టిన సర్వేకు కష్టాలు తప్పడం లేదు. కులగణన పేరుతో కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలు అడగడంపై పబ్లిక్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వేపై ప్రజల్లో చాలా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సర్వే కోసం రూపొందించిన ఫార్మాట్ విషయంలో అభ్యంతరాలు తెలుపుతున్నారు జనాలు. సర్వే ఫామ్‌లో నేరుగా 56 ప్రశ్నలు ఉన్నాయి. సబ్‌గా టైటిల్‌గా ఉన్న ప్రశ్నలు లెక్కిస్తే 70కి పైగా అవుతున్నాయి. ఈ ప్రశ్నల్లో చాలావరకు వ్యక్తిగత సమాచారాన్ని అడుగుతుండటంపై ప్రజలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ఆస్తులు..ఉద్యోగస్తుల జీతభత్యాలకు సంబంధించిన ప్రశ్నలు ఉండటంపై పబ్లిక్ మండిపడుతున్నారు. అన్ని వివరాలు ఎందుకు ఇవ్వాలంటూ ఎన్యుమరేటర్లను ప్రశ్నిస్తున్నారు. పూర్తిగా కాన్ఫిడెన్షియల్‌గా ఉంచే ఆస్తులను ఎలా బహిర్గతం చేస్తామంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్తులు, జీతభత్యాల వివరాలను ప్రభుత్వానికి చెప్తే ఏమవుతుందో అని భయం వెంటాడుతోంది. మరోవైపు ఈ పూర్తి సమగ్ర సమాచారంతో..ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కోత విధిస్తారేమోనని అనుమానం వ్యక్తమవుతోంది.వృద్ధాప్య పెన్షన్లు, రేషన్ కార్డులకు అనర్హత విధిస్తారేమోనన్న ఆందోళనలో ఉన్నారు జనం. అందుకే సర్వే విషయంలో ప్రజల నుంచి అంత సానుకూలత వ్యక్తం కావడం లేదనే టాక్ వినిపిస్తోంది. గతంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఉండగానే మళ్లీ కొత్తగా సర్వే చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ కుల సర్వేనే చేయాలనుకుంటే ఈ వ్యక్తిగత ఆదాయానికి సంబంధించిన ప్రశ్నలు ఏంటి అంటూ నిలదీస్తున్నారు.

సర్కారు పెద్దలు రంగంలోకి

కులగణన పేరుతో చేస్తున్న ఇంటింటి సర్వేపై ప్రజల నుంచి భిన్నమైన వాదన వినిపిస్తుండటంతో సర్కారు పెద్దలు రంగంలోకి దిగుతున్నారు. బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా రంగంలోకి దిగి సర్వే పట్ల ప్రజలు అనుమానం పడాల్సిన అవసరం లేదంటూ భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. మంత్రి హుస్నాబాద్ పట్టణంలో ఎన్యుమరేటర్స్‌తో కలిసి స్వయంగా సర్వేలో పాల్గొని వివరాలను నమోదు చేశారు. ప్రజా ప్రతినిధులు ఇంటింటి కుటుంబ సర్వేలో భాగస్వాములు కావాలని మంత్రి పొన్నం పిలుపునిచ్చారు. సర్వే ద్వారా మీ కుల బలమెంతో తెలిస్తే సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక వేయడానికి అవకాశం ఉంటుందని సర్వేకు సహకరించాలని కోరుతున్నారు. ఈ సమగ్ర సర్వే ద్వారా ఎవరెంతో వారికంత ఆలోచనలతో తేడాలు సరిచేయడానికి ఉపయోగపడుతుందని చెప్తున్నారు.

ఏదో కహాని ఉందని..

ప్రభుత్వం వివరణ ఎలా ఉన్నా.. ప్రజలు మాత్రం ఎన్యుమరేటర్లకు అన్ని వివరాలు చెప్పడం లేదు. కొందరు అయితే కనీస వివరాలు ఇచ్చేందుకు కూడా ఆసక్తి చూపడం లేదు. ఉద్యోగాలు,జీతాలు,అకౌంట్ నెంబర్లు,ఆస్తుల వివరాలు అడగటం వెనక ఏదో కహానీ ఉందని మండిపడుతున్నారు. ఇచ్చిన హామీలనే అమలు చేయకుండా ఇప్పటికే ఉన్న సంక్షేమ పథకాలకు కోతకు కుట్ర జరుగుతుందంటూ జనం తిట్లదండకం అందుకుంటున్నారు. వ్యక్తిగత ఆస్తులు ఆదాయం వంటి అంశాలను సర్వే నుంచి పక్కన పెట్టాలని కోరుతున్నారు.

# పత్తి రైతు పై ఆంక్షల కత్తి...



కర్నూలు : పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) విధించిన ఆంక్షలు రైతులకు గుదిబండగా మారాయి. 8-12 శాతం తేమ కలిగిన పత్తి మాత్రమే కొనుగోలు చేసేలా నిబంధనలను రూపొందించారు. అయితే ఈ ఏడాది కురిసిన వర్షాలు పత్తి పంటను దెబ్బతీయగా, వర్షాలతో పంట నాణ్యత కోల్పోయింది. వర్షాధారంగా వేసిన పంట సాధారణంగా ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కానీ అధిక వర్షాలు, తేమ కారణంగా 4 నుంచి 5 క్వింటాళ్లు మించడం లేదు. అరకొరగా వచ్చిన పత్తిని గ్రామాలు, మార్కెట్లలో వ్యాపారులు క్వింటాకు రూ.4 వేల నుంచి రూ.6,500 మధ్య చెల్లిస్తున్నారు. ఈ నేపథ్యాన కనీస మద్దతు ధరతో పత్తి కొనుగోళ్లకు సీసీఐను రంగంలోకి దించగా.. ఆదోని వ్యవసాయ మార్కెట్ల పరిధిలో 5 జిన్నింగ్ మిల్లులను కొనుగోళ్లకు ఎంపిక చేశారు.

దిక్కుతోచక ప్రైవేట్‌లో విక్రయం

ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం తేమ శాతం ఆధారంగా పత్తికి గరిష్టంగా రూ.7,521 ధర నిర్ణయించింది. అధిక వర్షాలతో దిగుబడి తగ్గిన నేపథ్యాన మద్దతు ధర తమకు కలిసొస్తుందని రైతులు ఆశించారు. కానీ తేమ పేరిట సీసీఐ కొర్రీలు పెడుతుండడం రైతులకు శాపంగా మారింది. మరోపక్క సీసీఐ కేంద్రాల్లో జాప్యాన్ని ఆసరా చేసుకుంటున్న వ్యాపారులు రూ.4 వేల నుంచి రూ.6,500 ధరతోనే పత్తిని కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు క్వింటాకు రూ.2వేల నుంచి రూ.3 వేల వరకు నష్టపోతున్నారు.

కొనుగోళ్లు అంతంతే..

5 జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆదోని మార్కెట్ పరిధిలోని 2 జిన్నింగ్ మిల్లులో కొనుగోళ్లు మొదలయ్యాయి. మార్కెట్ పరిధిలో మరో మిల్లులో కొనుగోళ్లు మొదలుపెట్టగా మిగతా 2 కేంద్రాల్లో ఇంకా శ్రీకారం చుట్టలేదు. ఇక రెండు మిల్లుల్లో కలిపి 224 టన్నుల పత్తిని మాత్రమే కొనుగోలు చేయడం గమనార్హం.

మద్దతు ధరకు తూట్లు

%పత్తిలో ఉన్న తేమ,రంగును బట్టి వ్యాపారులు ధరను నిర్ణయించాల్సి ఉంది. తేమశాతం ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువ ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తారు. ప్రస్తుతం 8 నుంచి 12 వరకు తేమ శాతం ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేసేందుకు దళారులు ఆసక్తి చూపిస్తున్నారు. 8 శాతం కన్నా ఎక్కువగా ఉన్న ఒక్కో శాతానికి కిలో ధర చొప్పున కోత విధిస్తున్నారు. వాతావరణ పరిస్థితులు, ఇతరత్రా కారణాలతో పత్తిలో తేమ 18-25 శాతం వరకు నమోదవు తోంది.ఆ స్థాయిలో ఉన్న పంటకు క్వింటాల్‌కు రూ.5,500 వేల నుంచి రూ.6,300 మధ్య మాత్రమే ధర పలుకుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

# ప్రతీకార రాజకీయం బూమరాంగే

హైదరాబాద్,రేవంత్, కాంగ్రెస్ మంత్రులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. విమర్శల పేరుతో అభ్యంతరకర భాష ప్రయోగిస్తున్నారు. కేసుల ఊసెత్తుతున్నారు. ఇలాంటివి వికటిస్తాయే తప్ప రేవంత్ టీమ్‌కు వ్యక్తిగతంగాకానీ, పార్టీ పరంగాగానీ ఉపయోగపడవు. ఇక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహం మార్చాలి. హుందా రాజకీయ పంథాను ఎంచుకోవాలి. ప్రజలు ఇష్టపడే ధోరణిని ప్రదర్శించాలి. చిన్న వయసులో ముఖ్యమంత్రిగా ఎదిగిన రేవంత్ సుదీర్ఘకాలం రాజకీయాల్లో మనుగడ సాధించాలంటే జాగ్రత్తగా అడుగులు వేయాలి. ఇంచుమించు తన వయసువారైన కేటీఆర్, హరీష్‌లను టార్గెట్‌గా చేసుకోవడం తప్పుకాదు. రాజకీయాల్లో ప్రత్యర్థులతో కొట్లాడటం తప్పుకాదు. కానీ అది ఏ తరహాలో ఉండాలన్నది ముఖ్యం. అవినీతి, అక్రమాలు జరిగినప్పుడు కఠిన చర్యలు తీసుకోవడం ముఖ్యమంత్రిగా రేవంత్ బాధ్యత. అది తప్పు కాదు. కానీ కక్ష సాధింపులో భాగంగానే ఆ చర్యలు తీసుకు న్నారన్న భావన ప్రజల్లో కలగకూడదు. రాజకీయాల్లో ప్రతీకార ధోరణులు, కక్షసాధింపు వ్యూహాలు చాలాసార్లు బూమరాంగ్ అయ్యాయి. తెలుగునేలపై చాలాసార్లు అది రుజువైంది కూడా. ఇప్పుడు తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై చేస్తున్న విమర్శలు, కేటీఆర్‌పై చేస్తున్న ఆరోపణలు, వాడుతున్న భాష, పదప్రయోగంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సగటు పౌరుడు ఇలాంటి రాజకీయాలను, భాషను ఇష్టపడడు. ప్రతీకార రాజకీయాలను వారు ప్రోత్సహించారు..సభల్లో దూకుడుగా మాట్లాడినప్పుడు చప్పట్లు మోగొచ్చు.. వివాదాస్పద వ్యాఖ్యలతో పత్రి కల్లో పతాకశీర్షికలు రావొచ్చు. కానీ అంతిమంగా ఎన్నికల్లో అలాంటి రాజకీయాలు ప్రతికూలంగానే పనిచేస్తాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధి కారంలో ఉండగా రేవంత్‌ను కేసుల్లో ఇరికించి, వేధించారన్న సానుభూతి.. ఆ పార్టీ ఓటమికి, కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి పరోక్షంగా కారణమైంది. ఏపీలో జగన్‌ను కేసుల్లో ఇరికించారన్న భావనతో ఏర్పడిన సానుభూతి, అతడు అధికారంలోకి రావడానికి ఒక కారణమైంది. జగన్ అధికారంలోకి వచ్చాక చంద్రబాబును అక్రమ అరెస్టులు, తప్పుడు కేసులతో వేధించారన్న భావన ప్రజల్లో నెలకొనడంతో ఆయనకు అండగా నిలిచారు.

తెలంగాణ సీఎం రేవంత్ ఆరోపణలు, విమర్శల్లో, చర్యల్లో వాస్తవాలు, నిజాలు ఉంటే ఉండొచ్చు. కానీ ప్రజల్లో ప్రతీకార చర్యగా ముద్రప డకూడదు. చిన్నవయసులోనే ముఖ్యమంత్రిగా ఎదిగిన రేవంత్ వ్యూహం మార్చాలి.

హుందాగా వ్యవహరించాలి.

దూకుడు తగ్గి నిర్మాణాత్మక చర్యలు తీసుకోవాలి. అప్పుడు సుదీర్ఘకాలంపాటు ప్రజల అండదండలుంటాయి. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం చాలా వేడెక్కాయి. హైడ్రా ఏర్పాటు, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు అమలు నేపథ్యంలో మొదలైన వేడి తారాస్థాయికి చేరింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర పదజాలంతో ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ళు, ఫార్ములా వన్ ఈ రేస్ వంటి వ్యవహార్లో దర్యా ప్తులు ఊపందుకున్నాయి. తెరవెనుక ఏదో జరుగుతోందన్న ఉత్కంఠ కలిగిస్తున్నారు. బాంబులు పడతాయంటూ కొం దరు మంత్రులు ప్రకటనలు చేస్తున్నారు. పరోక్షంగా బీఆర్ఎస్ అగ్రనేతల అరెస్టులుంటాయన్న సంకేతాలు ఇస్తు న్నారు. ప్రస్తుతానికి కేసీఆర్ మౌనంగానే ఉంటున్నప్పటికీ.. కేటీఆర్ మాత్రం తీవ్రస్థాయిలోనే ప్రతిస్పందిస్తున్నారు. హైదరాబాద్‌లోనే ఉన్నా%ొ% అరెస్టు చేసుకోమంటూ సవాల్ విసురుతున్నారు. ఇంచుమించు కాంగ్రెస్ మాదిరిగానే అదే స్థాయిలో పదప్రయోగం చేస్తున్నారు. ఢీ అంటే ఢీ అంటు న్నారు. రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల్లో ప్రభుత్వ విఫలమైందంటూ దుయ్యబడుతున్నారు. కేసులకు, అరెస్టు లకు భయపడబోమంటున్నారు. నిజానికి అరెస్టులు జరుగు తాయా? ఎవరిని అరెస్టు చేస్తారు? అనేవి ఊహాజనితమే. ఇక్కడ అధికారపక్షం కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ప్రతీకార రాజకీయాలను ప్రజలు గతంలో ఎప్పుడూ ఆద రించలేదు. కక్షసాధింపునకు పాల్పడుతున్నారన్న భావన ప్రజల్లో కలిగితే అధికార పక్షానికి నష్టమే జరుగుతుంది. వా స్తవాలు ఏమైనా, చర్యలు సమంజసమే, చట్టబద్ధమే అయి నా.. ప్రతీకార చర్యలుగా భావించేలా ప్రభుత్వాధినేతలు ప్రవర్తిస్తే వికటిస్తుంది. గతానుభవాలు అదే చెబుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ఒకసారి గుర్తు చేసుకుందాం. 2004-2009 మధ్య వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేసింది. తెలుగుదేశం పార్టీ విపక్షపాత్రకు పరిమితమైంది. చంద్రబాబును లక్ష్యంగా చేసుకుని వైఎస్ఆర్, రోశయ్య వంటివారు చెడు గుడు ఆడుకున్నారు. అదే స్థాయిలో చంద్రబాబు ఎదురు దాడికి దిగేవారు. అసెంబ్లిలో వారి మధ్య జరిగే చర్చ హాట్ హాట్‌గా ఉండేది. అసెంబ్లి సమావేశాల ప్రత్యక్ష ప్రసారంలో చర్చలను చూసేందుకు ప్రజలు టీవీలకు అతుక్కుపోయే వారు. చర్చ ఎంత తీవ్రంగా జరిగినా.. ఆరోపణలు ఏ స్థాయిలో ఉన్నా అవి అసెంబ్లికే పరిమితమయ్యేవి. విడిగా కక్షసాధింపులకు వైఎస్ఆర్ ఇష్టపడేవారు కాదు. చంద్రబాబు దగ్గరి బంధువు, విపక్షానికి చెందిన బాలకృష్ణ ఇంట్లో జరిగిన కాల్పుల సంఘటనను వైఎస్ఆర్ రాజకీయాలకు వాడుకో లేదు. కేసుల పేరుతో వారిని వేధించలేదు. ఆ వ్యవహారాన్ని పోలీసులకే వదిలేశారు. ఆ ఉదంతంపై బయట విమర్శలు కూడా చేయలేదు. కానీ విపక్షాలను ఎక్కడ ఎండగట్టాలో అక్కడ దుమ్ముదులిపే



వారు. వైఎస్ఆర్ దార్శనికత అది. పరిపాలన దగ్గర మాత్రం సంక్షేమం, అభివృద్ధిని నమ్ముకు న్నారు. జనక్షేత్రంలోకి వెళ్లి రెండోదఫా (2009) మళ్లి గెలి చారు. దురదృష్టవశాత్తూ ప్రమాదంలో కన్నుమూ శారు. ఆ తరువాతి పరిణామాల్లో జగన్‌పై అక్రమాస్తుల కేసు కార ణంగా 15 నెలలపాటు జైలులో ఉన్నారు. ఇది టీడీపీ, కాంగ్రెస్ కక్షపూరితంగా చేశాయన్న భావన ప్రజల్లో నెల కొంది. ఆయనపై సానుభూతికి కారణమైంది. రాష్ట్ర విభజన దరిమిలా 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్ప టికీ, 2019లో జగన్ అధికారంలోకి రావడానికి పరోక్షంగా ఈ సానుభూతి పనిచేసింది. ఇక తెలంగాణ విషయానికి వద్దాం. ప్రత్యేక తెలంగాణ సాధనతో కేసీఆర్ ప్రజల దృష్టిలో హీరోగా నిలిచారు. అద్భుతమైన పథకాలు అమలు చేశారు. కాళేశ్వరంవంటి సూపర్ ప్రాజెక్టులతో దేశమంతా ఇటువైపు చూసేలా చేశారు. జనం వరుసగా రెండుసార్లు అధికారం కట్టబెట్టారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రపన్నారన్న నెపంతో రేవంత్ రెడ్డిపై ఓటుకు నోటు కేసు పెట్టడం, ఆయన కుమార్తె వివాహం వేళ అరెస్టు చేయడం వంటి చర్యలు కక్షసాధింపు చర్యలుగానే ప్రజలు భావిం చారు. రేవంత్ అప్పట్లో టీడీపీలో ఉన్నప్పటికీ ప్రజల్లో సానుభూతి వచ్చింది. ఆ తరువాతి పరిణామాల్లో ఆయన కాంగ్రెస్‌లో చేరి శాసనసభ ఎన్నికలకు (2023) వెళ్లారు. రేవంత్‌పై కేసీఆర్ తీవ్రపదజాలంతో విమర్శలు గుప్పించడం వంటి పరిణామాలు వికటిం చాయి. ప్రజలు రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్‌ను ఆదరించారు. ఇవన్నీ తెలుగునాట జరిగిన పరిణామాలు. ప్రభుత్వంపై విపక్ష నేతలుగా కేటీఆర్, హరీష్, బీజేపీకి చెందిన బండి సంజయ్ వంటివారు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. రాజకీయాల్లో అది సహజం. సోషల్ మీడియా కాస్త అతిగా స్పందిస్తోంది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు నేపథ్యంలో అగ్రనేత రాహుల్‌ను లక్ష్యంగా చేసుకుని రేవంత్‌పై అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. సహజంగా ముఖ్య మంత్రి రేవంత్ సహా కాంగ్రెస్ నేతలకు ఇది గిట్టదు. ఈ నేప థ్యంలో రేవంత్, కాంగ్రెస్ మంత్రులు దూకుడుగా వ్యవహ రిస్తున్నారు. విమర్శల పేరుతో అభ్యంతరకర భాష ప్రయోగిస్తున్నారు. కేసుల ఊసెత్తుతున్నారు. ఇలాంటివి వికటిస్తాయే తప్ప రేవంత్ టీమ్‌కు వ్యక్తిగతంగాకానీ, పార్టీ పరంగాగానీ ఉపయోగపడవు. ఇక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహం మార్చాలి. హుందా రాజకీయ పంథాను ఎంచుకో వాలి. ప్రజలు ఇష్టపడే ధోరణిని ప్రదర్శించాలి. కాళేశ్వరం సహా అనేక వ్యవహారాల్లో కుంభకోణాలు, అవినీతి జరిగిందని భావిస్తున్నప్పుడు, ఆధారాలున్నప్పుడు ఆ కేసుల సంగతి కేంద్ర దర్యాప్తు సంస్థలకు అప్పగించడం ఓ పరిష్కారం. దీనివల్ల రెండు ప్రయోజనాలు ఉంటాయి. కేసుల్లో నిజానిజాలను కేంద్రం నిగ్గు తేల్చాలి. వాస్తవాలు రూఢీ అయితే చర్యలు తప్పవు. అది కేంద్రం ఖాతాలోకి వెడు తుంది. కక్షసాధింపునకు పాల్పడ్డారన్న అపఖ్యాతి రేవంత్‌కు తప్పుతుంది. చర్యలు తీసుకోకపోతే%ొ% బీఆర్ఎస్‌తో కేంద్రం లోని బీజేపీ మిలాఖత్ అయ్యారంటూ విమర్శించే అవకాశం దక్కుతుంది. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య అవగాహన ఉందని ఎప్పటినుంచో కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణకు దీనితో బలం చేకూరుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వాస్తవాన్ని గుర్తించాలి. కేసీఆర్‌పై ఇప్పటికీ ప్రజల్లో ఆదరణ, సానుభూతి ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చిన ఓట్ల శాతం తక్కువేమీ కాదు. స్థానిక కారణాలవల్ల ఆ పార్టీ ఓటమి పాలైంది. తెలం గాణ తెచ్చుడులో కేసీఆర్ పాత్రను మరవలేం. పైగా వయసు మీరింది. మౌనంగా ఉంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయనపై దూకుడుగా వ్యవహరిస్తే కక్షసాధింపుగానే ప్రజలు భావించే అవకాశం ఉంది. చిన్న వయసులో ముఖ్యమం త్రిగా ఎదిగిన రేవంత్ సుదీర్ఘకాలం రాజకీయాల్లో మనుగడ సాధించాలంటే జాగ్రత్తగా అడుగులు వేయాలి. ఇంచు మించు తన వయసువారైన కేటీఆర్, హరీష్‌లను టార్గెట్‌గా చేసుకోవడం తప్పుకాదు. రాజకీయాల్లో ప్రత్యర్థులతో కొట్లా డటం తప్పుకాదు. కానీ అది ఏ తరహాలో ఉండాలన్నది ముఖ్యం. అవినీతి, అక్రమాలు జరిగినప్పుడు కఠిన చర్యలు తీసుకోవడం ముఖ్యమంత్రిగా రేవంత్ బాధ్యత. అది తప్పు కాదు. కానీ కక్షసాధింపులో భాగంగానే ఆ చర్యలు తీసుకు న్నారన్న భావన ప్రజల్లో కలగకూడదు. అసెంబ్లి వేదికగా సాధికార చర్చకు ఆస్కారం ఇవ్వాలి. అక్కడే విమర్శలు గుప్పించాలి. తప్పు లను నిరూపించాలి. సంక్షేమాభి వృద్ధి అజెండానే ప్రజలు కోరుకుంటారన్న సత్యాన్ని గ్రహించి అడుగులు వేయాలి. ఇది నిపుణుల సూచన. కాంగ్రెస్ శ్రేణులు కూడా అదే కోరుకుంటున్నాయి.

# మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే

అమరావతి,వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైసీపీనే అని మాజీ సీఎం వైఎస్ జగన్ ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. కేసులకు భయపడొద్దని.. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్సీలతో తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో వైసీపీ ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రతిపక్ష హోదా కోరుతూ కోర్టులో పిటిషన్ వేశామని జగన్ తెలిపారు. కానీ దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమాధానం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఉన్న ఏకైక ప్రతిపక్షం మనమే.. అయినా ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని అన్నారు. మనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాల్సి వస్తుందని.. అధికార పక్షం అంగీకరించడం లేదని తెలిపారు. అసెంబ్లీలో అవకాశం ఇవ్వకుంటే.. మీడియా ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. వైఎస్ జగన్ అసెంబ్లీకి రాకపోతే అసెంబ్లీ సమావేశాలేమీ ఆగవని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈ నెల 22 వరకు అసెంబ్లీ సమావేశాలు సీరియస్‌గా జరుగుతాయని ఆయన స్పష్టంచేశారు. ఎమ్మెల్యేలు విధిగా అసెంబ్లీకి హాజరవ్వాలని సూచించారు. బడ్జెట్‌పై రేపు అసెంబ్లీ కమిటీ హాలులో ఎమ్మెల్యేలు అందరికీ శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. అలాగే విప్, చీఫ్ విప్‌లను కూడా రేపే ఖరారు చేస్తామని అన్నారు.

# గిరిజనులపై దాడుల చేయడం దుర్మార్గం

మహబూబాబాద్, సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గ కొడంగల్‌లోని లెగచెర్లలో గిరిజనులపై పోలీసులు దాడులు చేయడం అమానుషమని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో 13వేల ఎకరాల భూమి ఉండగా, ఇక్కడ కాదని కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఫార్మా కంపెనీ తీసుకొచ్చేందుకు రేవంత్ రెడ్డి ఎందుకు ఆరాటపడుతున్నారని ఆమె ప్రశ్నించారు. పచ్చని పొలాల మధ్య ఫ్యాక్టరీ పెట్టడం వల్ల పొల్యూషన్‌తో చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఇబ్బంది వాటిల్లుతుందని నిన్న అధికారులు పోతే రైతులు అడ్డగించారన్నారు. రైతుల బాధలను అర్థం చేసుకోకుండా అర్ధరాత్రి పోలీసులు వేల సంఖ్యలో వెళ్లి గిరిజనులను అరెస్టు చేసి కొట్టడాన్ని కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నాం. నీ సొంత నియోజకవర్గంలోనే రైతులను మెప్పించలేని రేవంత్ రెడ్డి రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలను ఎలా మెప్పిస్తారని ఆమె సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజలు చేసుకున్న పాపమా అని నిలదీశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్న సీఎం రేవంత్‌పైనే కేసులు పెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత 11 నెలల కాలంలో ఇప్పటికీ 25 సార్లు ఢిల్లీ వెళ్లారని, ఆరోపించారు. ప్రజల సమస్యలు పక్కకు పెట్టి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి, ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చెక్కర్లు కొట్టడమే సరిపోతుందని విమర్శించారు. ఇప్పటికైనా లగచర్లలోని గిరిజన రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు.

# బీఆర్ఎస్ ప్లాన్..

హైదరాబాద్,జనం గొంతై వినిపిస్తున్నామ్. అధికారం లేకున్నా..అరెస్ట్ అంటూ భయపెడుతున్నా వెనక్కి తగ్గడం లేదు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చి 11 నెలలు అయిపోతుంది. ఇంకో నెల అయితే ఏడాది అవుతుంది. వన్ ఇయర్ ప్రొటెస్ట్ దద్దరిల్లిపోవాల్సిదేనంటోంది బీఆర్ఎస్. ఎప్పటికప్పుడు ప్రభుత్వ వైఫల్యాలపై గళ మెత్తుతూనే..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిన సందర్భంగా..పెద్ద ఎత్తున నిరసనకు రెడీ అవుతోంది. ఇచ్చిన హామీలేంటి.? అమలు చేసిందేంటి.? అంటూ అధికార కాంగ్రెస్‌ను నిలదీసేందుకు..భారీ కార్యక్రమానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

అప్పటి నుంచి దద్దరిల్లిపోవాల్సిందేనంటోంది బీఆర్ఎస్

అపోజిషన్ రోల్‌లో తగ్గడం లేదు బీఆర్ఎస్. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎక్స్‌పోజ్ చేస్తూనే ఉంది. అయితే వన్ ఇయర్ టైమ్ ఇవ్వాలనే ఆలోచనతో ఎక్కువగా దూకుడు ప్రదర్శించడం లేదు బీఆర్ఎస్ నేతలు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు అయిపోతుంది. వచ్చే నెల 7వ తేదీ నాటికి ఏడాది పూర్తి చేసుకుంటుంది. అప్పటినుంచి దద్దరిల్లిపోవాల్సిందేనంటోంది బీఆర్ఎస్. అధికార పార్టీ వైఫల్యాలపై మరింత బలంగా పోరాడాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఆందోళనలు, సభలు, సమావేశాలతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్లాన్ చేస్తోంది.

అప్పటి నుంచి అసలు సీన్ ఏంటో చూపిస్తామంటున్నారు గులాబీ నేతలు..

ఆరు గ్యారెంటీలు.. 420 హామీల కథేంటని ఇప్పటికే..అధికార పార్టీని కార్నర్ చేస్తోంది బీఆర్ఎస్. ఓవైపు కేటీఆర్..మరోవైపు హరీశ్‌రావు..పార్టీ ఎమ్మెల్యేలు ప్రెస్ మీట్లు పెడుతూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ వైఫల్యాలపై గళం వినిపిస్తున్నారు. అయితే పూర్తిస్థాయి ఆందోళనలకు బీఆర్ఎస్ రెడీ అవుతోన్నట్లు తెలుస్తోంది. రుణమాఫీ, 4 వేల పెన్షన్, మహిళలకు నెలకు 2500, ఉద్యోగాల భర్తీపై గట్టిగనే పోరాడాలని ఫిక్స్ అయ్యారట. డిసెంబర్ 7నాటికి రేవంత్ సర్కార్ ఏర్పడి ఏడాది అవుతుందని అప్పటి నుంచి అసలు సీన్ ఏంటో చూపిస్తామంటున్నారు గులాబీ నేతలు. బాస్ కూడా రంగంలోకి దిగుతారని..అప్పుడు అధికార కాంగ్రెస్‌కు ఆందోళనల రుచేంటో చూపిస్తామంటున్నారు.

సంవత్సరికం పేరుతో సభ నిర్వహించాలన్న యోచన..

ప్రజల సమస్యలపై ప్రజాక్షేత్రంలోనే ఉండేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది బీఆర్ఎస్. 11 నెలలుగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న గులాబీ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఓ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. ఏడాది కాలంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ సంవత్సరికం పేరుతో సభ నిర్వహించాలన్న యోచనలో గులాబీ పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రత్యేకంగా పాటలు కూడా సిద్ధం చేయిస్తున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక బృందం పాటల రూపకల్పనలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది.

సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రచారం..

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు..వాటి అమలు, ప్రభుత్వం తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్లాన్ రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యమ సమయంలో మాదిరిగానే ఇప్పుడు కూడా సాంస్కృతిక బృందాలతో ప్రత్యేకంగా వీడియోలు రూపొందించే పనిలో గులాబీ నేతలు ఉన్నట్లు చెబుతున్నారు. షార్ట్ ఫిలిమ్స్ రూపొందించి ప్రభుత్వం ఏయే రంగాల్లో విఫలమైందో వివరించే ప్రయత్నం చేస్తున్నారట.

# అన్నదారిలో తమ్ముడు.. చిన్నిపై గుస్సా..



అమరావతి,ఆంధ్రప్రదేశ్ రాజధాని కేంద్రం విజయవాడ. విజయవాడ లోక్‌సభ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట.. అయితే టీడీపీకి ఎప్పటికప్పుడు ఎంపీలే తలనొప్పిగా మారుతున్నారన్న వాదన వినిపిస్తుంది. మొన్నటి వరకు పార్టీని ఇబ్బంది పెట్టిన అన్న నానిని వదిలించుకుని.. తమ్ముడు కేశినేని చిన్నిని తీసుకొచ్చి ఎంపీగా గెలిపించుకున్నారు తెలుగు తమ్ముళ్లు.. ఇప్పుడు ఆయనపై కూడా అసంతృప్తి జ్వాలలు వెల్లగక్కుతున్నారు. ఎంపీ వ్యవహారతీరు, ఒంటెద్దు పోకడలతో పార్టీకి తీరని నష్టం కలుగుతుందని వాపోతున్నారు. అసలింత తక్కువ సమయంలో కేశినేని చిన్నిపై అంత వ్యతిరేకత ఎందుకొచ్చింది?రాష్ట్రం మొత్తం వైసీపీ గాలివీచినా 2019లో విజయవాడ లోక్‌సభ స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది .. 2014, 19 ఎన్నికల్లో కేశినేని నాని టీడీపీ ఎంపీగా గెలిచారు . రెండో సారి గెలిచినప్పుడు తన షార్ట్ టెంపర్‌తో పార్టీలో అందరికీ దూరమయ్యారు. తన తమ్ముడు కేశినేని చిన్నికి పార్టీలో ప్రాధాన్యత లభిస్తుందన్న కోపం.. మరోసారి తనకు టికెట్ దక్కదన్న అక్కసులో పార్టీపై తిరుగుబాటు చేసి .. హడావుడిగా తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లి జగన్ సమక్షంలో వైసీపీలో చేరిపోయారు. విజయవాడ ఎంపీగా వైసీపీకి సరైన అభ్యర్థి లేకపోవడంతో కేశినేని నానినే వారికి దిక్కయ్యారు..టీడీపీ నుంచి అనుకున్నట్లుగానే నాని తమ్ముడు కేశినేని చిన్ని టికెట్ దక్కించుకుని అన్నపై ఘన విజయం నమోదు చేశారు. దాంతో నాని రాజకీయ సన్యాసం ప్రకటించడంతో బెజవాడ పాలిటిక్స్‌లో ఆయన అధ్యయనం ముగిసింది. విజయవాడ తమ్ముళ్లు పార్టీకి కేశినేని నాని తలనొప్పి వదిలిందని ఆనందపడుతుంటే.. ఇప్పుడు ఎలాంటి రాజకీయ అనుభవం లేని కేశినేని చిన్ని వారికి తలనొప్పిగా తయారయ్యారంట.విజయవాడ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో టీడీపీనే గెలిచింది. ఇప్పుడు ఇదే పెద్ద సమస్యగా మారిందంట.. ఏడుగురు ఎమ్మెల్యేలతో ఎంపీ చిన్నికి ఏదో రకమైన వివాదం కొనసాగుతోందట. తాను ఎంపీనని వందల కోట్లు ఖర్చుపెట్టి మిమ్మల్ని గెలిపించుకొని, తాను గెలిచానని.. కాబట్టి తాను చెప్పిందే చేయాలని చిన్ని హుకుం జరీ చేశారంట. జగ్గయ్యపేట, నందిగామ తిరువూరు, మైలవరం నియోజకవర్గం నేతలతో ఇసుక విషయమై ఎంపీ అవలంభిస్తున్న వైఖరి వివాదాస్పదంగా తయారైంది.కేశినేని పేరుతో ఆ నియోజకవర్గాల్లో పెద్ద పెద్ద లారీలు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నాయంట. ప్రతి లారీపై కేశినేని అని రాసి మరి ఇసుకను పక్క రాష్ట్రానికి తరలిస్తున్నారని.. కనీసం ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వకుండా వారితో కోఆర్డినేషన్ చేసుకోకుండా ఎంపీ చిన్ని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. దీంతో ఎమ్మెల్యేలు ఇటీవల అధినేతకి ఫిర్యాదు కూడా చేశారు.. దానిపై విచారణ జరిపించి మాట్లాడదామని చంద్రబాబు భరోసా ఇచ్చారంటున్నారు.ఎన్నికల ముగిసే వరకు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరితో కలసి మెలసి తిరిగిన కేశినేని చిన్ని.. గెలిచిన తర్వాత ఒక కోటరిని ఏర్పాటు చేసుకొని దాంతో లోక్‌సభ సెగ్మెంట్‌ని శాసించాలని చూస్తున్నారంట. కార్యకర్తలు, నేతలు ఆయన్ని కలవాలంటే కోటరీ పర్మిషన్ తీసుకోవాలంట.. తిరుపతి వెంకన్న దర్శనం అన్న అవుతుందేమో కానీ విజయవాడ ఎంపీ దర్శనం కావట్లేదని పార్లమెంటు పరిధిలోని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గెలిచే వరకు నేనే మీరు మీరే నేను అన్న చిన్ని.. గెలిచిన తర్వాత మాత్రం ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కొక ఇన్చార్జిని.. వారందరినీ కోఆర్డినేట్ చేయడం కోసం పార్లమెంట్ ఆఫీసులో మరికొందరితో ఒక టీమ్‌ని ఏర్పాటు చేసి కార్యకర్తలకి అందుబాటులో లేకుండా పోయారంట. విజయవాడ నగరంలో మూడు అసెంబ్లీ స్థానాలు ఉండగా ఒకచోట బిజెపి గెలిచింది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ముగ్గురు ఎమ్మెల్యేలతో ఆశించిన స్థాయిలో ఎంపీ కి సత్సంబంధాలు లేకుండా పోయాయి.. ఏ కార్యక్రమమైనా ఎవరికి వారే చేసుకుంటున్నారు.ఇటీవల జరిగిన మద్యం టెండర్ల విషయంలో ఎమ్మెల్యేలకు, ఎంపీకి మధ్య బేధాభిప్రాయాలు వచ్చినట్లు బెజవాడలో చర్చ నడుస్తుంది.. తనపై చంద్రబాబుకి లేనిపోని ఫిర్యాదులు చేశారని చిన్ని పై సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా తీవ్ర అసంతృప్తితో ఉన్నారంట. ఇటీవల బెజవాడ వరదల సమయంలో చిన్ని చెప్పిందాన్ని బేస్ చేసుకుని అధికారులు, ప్రజల సమక్షంలో ఉమాపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక వెస్ట్ బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరితో కూడా చిన్నికి సత్సంబంధాలు లేవంట .. సూపర్ సీనియర్ అవ్వడంతో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు తో మాత్రం అంతోఇంతో సయోధ్య కొనసాగిస్తున్నాంటున్నారు.2019లో వైసిపి గాలిలో కూడా టీడీపీని గెలిపించుకున్న బెజవాడ పై పార్టీ పెద్దలు ఫోకస్ చేయాలని లేకపోతే రానున్న రోజుల్లో ఇబ్బందులు తప్పవని కార్యకర్తలు అంటున్నారు. వైసీపీ కార్పొరేటర్ లని చేర్చుకునే విషయంలో నియోజకవర్గ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరగకుండా ఎంపీ నేరుగా చేర్చుకున్నారంట. అదే విభేదాలన్నిటీ ప్రధాన కారణమన్న వాదన వినిపిస్తుంది. మరి ఈ జూనియర్ కేశినేని తలనొప్పిని టీడీపీ పెద్దలు ఎలా సరిచేస్తారో చూడాలి.

# కొడంగల్‌లో అసలేం జరుగుతోంది..

హైదరాబాద్,సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో నిన్న కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడితో తెలంగాణ ఉలిక్కిపడింది. ఏకంగా కలెక్టర్ పైనే దాడి జరగడంతో ప్రభుత్వం ఈ ఘటనను అత్యంత సీరియస్ గా తీసుకుంది. ఈ దాడిలో పాల్గొన్న వారు ఎవరు? వారి వెనుక ఎవరు ఉన్నారు? అన్న కోణంలో ఇప్పటికే పోలీసులు ముమ్మరంగా విచారణ చేస్తున్నారు. ఈ దాడి వెనుక బీఆర్ఎస్ అగ్ర నేతలు ఉన్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే.. అసలు లగచర్లలో ఫార్మాసిటీని పెట్టాలని ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయం తీసుకుంది? ఇందుకోసం ఎన్ని ఎకరాలను సేకరిస్తున్నారు? రైతులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? అన్న అంశం తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశమైంది.

గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు ఏర్పాటుకు నిర్ణయం..

కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో ఫార్మాసిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మొత్తం 20 వేల ఎకరాల్లో భారీ ఎత్తున ఈ ఫార్మాసిటీని ఏర్పాటు చేయాలని భావించారు. అయితే.. గతేడాది డిసెంబర్లో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్.. ఆ ప్రాజెక్ట్ ను రద్దు చేసింది. భూ సేకరణలో ఇబ్బందులు తలెత్తడంతో పాటు కాలుష్యంతో ఇబ్బంది పడతామంటూ స్థానిక రైతులు ఆందోళనలు చేయడమే ఇందుకు కారణం. అనంతరం సమీకృత గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్ల ప్రాజెక్టును తీసుకువస్తామని రేవంత్ సర్కార్ ప్రకటించింది. జనవరిలో జరిగిన బయో ఏసియా అంతర్జాతీయ సదస్సులో ఇందుకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికను సీఎం ప్రకటించారు. రాజధాని హైదరాబాద్ కు సమీపంలోని వికారాబాద్, మెదక్, నల్లగొండ జిల్లాలను ఈ గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు ఏర్పాటుకు ప్రభుత్వం ఎంపిక చేసింది. ఒక్కో క్లస్టర్లలో మూడు నుంచి నాలుగు గ్రామాలు ఉండనున్నాయి.

ఆగస్టులో భూ సేకరణకు అడుగులు..

ఆగస్టులో ఇందుకు సంబంధించిన భూ సేకరణకు ప్రభుత్వం అడుగులు వేసింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం నుంచి సేకరణను ప్రారంభించింది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల, హకీంపేట, పోలేపల్లి గ్రామాల్లో 1,373 ఎకరాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దాదాపు 700 ఎకరాల సేకరణకు నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. ఇందుకు సంబంధించి అధికారులు ఆయా గ్రామాల రైతులతో చర్చలు జరపిందుకు అప్పటి నుంచి ప్రయత్నిస్తున్నారు. కానీ రైతులు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నారు. ప్రభుత్వం ఎకరాకు రూ.10 లక్షల వరకు పరిహారం, ఇంటి స్థలం, ఇంటకో ఉద్యోగం ఇస్తామని చెబుతోంది. ఈ ప్రాంతంలో మొత్తం పది వేల ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు ఈ రోజు నిర్వహించిన ప్రెస్ మీట్లో తెలిపారు.



భూమి పోతే బతికేదెట్లా..

కానీ రైతులు మాత్రం ఫార్మా కంపెనీలు వస్తే కాలుష్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బంగారం లాంటి తమ భూములకు అంత తక్కువ పరిహారం ఇస్తారా? అని ఫైర్ అవుతున్నారు. తమకు వ్యవసాయం తప్పా మరొకటి తెలియదని.. ఇప్పుడు తమ భూములను ఫార్మాసిటీకి ఇస్తే ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబరు 25న కూడా ప్రజాభిప్రాయ సేకరణ కోసం అధికారులు ప్రయత్నించగా.. బాధిత రైతులు అడ్డుకున్నారు. ఆ సమయంలో రోటిబండ తండాలో కాంగ్రెస్ పార్టీ దుద్యాల మండల అధ్యక్షుడు అవిటి శేఖర్‌పై దాడి జరిగింది. పోలీసులు ఆయనను ఆసుపత్రికి తరలించారు. హకీంపేటలో కొందరు రైతులు సెప్టెంబరు నుంచి నిరాహార దీక్షలు చేసి తమ నిరసనను తెలుపుతున్నారు. వివిధ రూపాల్లో తమ ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో నిన్న రైతుల అభిప్రాయాలు సేకరించడానికి వచ్చిన కలెక్టర్లతో పాటు అధికారులపై దాడి జరిగింది.

ప్రభుత్వం నెక్స్ట్ స్టెప్ ఏంటి?

నిన్న అధికారులపై దాడి జరగడంతో ప్రభుత్వ పెద్దలు రంగంలోకి దిగారు. ఈ రోజు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐజీ సత్యనారాయణ, ఎస్పీ నారాయణ రెడ్డితో సమావేశం అయ్యారు. వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సెక్యూరిటీ లేకుండా కలెక్టర్ ను గ్రామంలోకి తీసుకెళ్లడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు ఎవరు అడ్డుపడినా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ లో చేపట్టబోయే ఈ ప్రాజెక్ట్ పై సీఎం రేవంత్ రెడ్డి వెనక్కు తగ్గే అవకాశం మాత్రం కనిపించడం లేదని తెలుస్తోంది. అవసరం అయితే.. ఆయనే రైతుల ప్రతినిధులతో చర్చించి పరిహారం పెంపుపై ప్రకటన చేసే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది. మీకు ఎలాంటి ఇబ్బంది రాదని భరోసా ఇచ్చే ఛాన్స్ ఉంది.

# కేటీఆర్ ఢిల్లీ టూర్ వెనుక అసలు కథ ఇదేనా?

హైదరాబాద్,ఆ నేత ఢిల్లీ టూర్ వెనుక ఇంత ఉందా? అసలు భలే ప్లాన్ వేశారే. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ నేత, ఉన్నట్లుండి ఢిల్లీ టూర్ కు వెళ్లడం వెనుక ఉన్న అసలు విషయం ఇదేనంటూ.. కాంగ్రెస్ ఎమ్మెల్యే కుండబద్దలు కొట్టారు.తెలంగాణకు చెందిన మాజీ మంత్రి కేటీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్లిన విషయం అందరికీ తెలిసిందే. అయితే హైదరాబాద్ ఫార్ములా వన్ కార్ రేసుకు సంబంధించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్, ఒక్కసారిగా ఢిల్లీ టూర్ కు వెళుతున్నట్లు ప్రకటించారు. ఢిల్లీ టూర్ కు వెళ్లిన కేసీఆర్, అక్కడ బీజేపీ నేతలను కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫిర్యాదు చేసేందుకు వెళ్లినట్లు కేటీఆర్ స్వయంగా ట్విట్టర్లో ప్రకటించారు. కానీ అసలు విషయం అది కాదని, ఇప్పటికే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్, బీజేపీని ప్రసన్నం చేసుకునేందుకు ఢిల్లీ వెళ్లినట్లు ప్రభుత్వ విప్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావని, ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన లేదన్నారు. నేడు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తూ.. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించి ప్రజాదరణ పొందుతుండగా, అది ఓర్వలేని బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలు సాగిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో జాబ్స్ నోటిఫికేషన్స్, ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు చేస్తుండగా, ప్రజలకు మేలు జరగడం




సహించలేని స్థితిలో బీఆర్ఎస్ ఉందన్నారు.ఢిల్లీ వెళ్లిన కేటీఆర్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకునేందుకు వెళ్లినట్లు విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని, తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను కప్పిపుచ్చుకునేందుకు, బీజేపీ పెద్దలతో ఒప్పందం కోసం ఢిల్లీకి వెళ్లినట్లు లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. కేటీఆర్ నిజాయితీపరుడైతే ఢిల్లీకి ఎందుకు వెళ్లారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కానీ ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్ నాయకుల అక్రమాలను తాము ప్రజల ముందు ఉంచుతామని, ఇప్పటికైనా ఆ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను మానుకోవాలని హితవు పలికారు.

# మణిపుర్‌లో మహిళలు,చిన్నారులు మిస్సింగ్



మణిపూర్:మణిపూర్‌లో సోమవారం మిలిటెంట్లు, భద్రత బలగాల మధ్య కాల్పులు చోటుచేసుకోగా.. అప్పటినుంచి పలువురు మహిళలు, చిన్నారులు కనిపించడం లేదు. వాళ్ల ఆచూకి కోసం భద్రతా సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారుమణిపూర్‌లో మళ్లీ హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. సోమవారం జిరిబామ్ జిల్లాలో మిలిటెంట్లు, భద్రత బలగాల మధ్య కాల్పులు చోటుచేసుకోవడంతో 10 మంది కుకీ మిలిటెంట్లు హతమయ్యారు. అయితే సోమవారం నుంచి పలువురు మహిళలు, చిన్నారులు కనిపించడం లేదు. వాళ్ల ఆచూకి కోసం భద్రతా సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారు. ప్రస్తుతం కనిపించకుండా పోయిన ముగ్గురు మహిళలు, ముగ్గురు చిన్నారుల కోసం బలగాలు గాలిస్తున్నాయని మణిపుర్ పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. సోమవారం జరిగిన ఈ కాల్పుల్లో 10 మంది కుకీ మిలిటెంట్లు హతమవ్వగా.. మరో ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్లకు గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని బోరోబెక్రా పోలీస్ స్టేషన్‌పై సోమవారం మధ్యాహ్నం కొందరు మిలిటెంట్లు దాడులు చేశారు. ఆ తర్వాత దగ్గర్లో ఉన్న జకురాడోర్ కరోంగ్ అనే గ్రామం వైపు దూసుకెళ్లి నానా బీభత్సం చేశారు. చాలా దుకాణాలకు నిప్పు పెట్టారు. ఈ నేపథ్యంలోనే భద్రతా దళాలు- మిలిటెంట్ల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 10 మంది సాయుధులు హతమైనట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది మణిపుర్‌లో మెయిటీలు, కూకీ జాతుల మధ్య జరిగిన హింసాత్మక ఘటనలు దేశవ్యాప్తంగా సంచలనం రేపిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఇద్దరు మహిళలను నగ్నంగా తీసుకెళ్లి అత్యాచారం చేసిన దుమారం రేపింది. ఇప్పటికీ మణిపుర్‌లో మెయిటీలు, కూకీ జాతుల మధ్య సమస్యలకు పరిష్కారం దొరకలేదు. కేంద్ర ప్రభుత్వ చర్యలతో కొద్దినెలలుగా అక్కడ ప్రశాంత వాతవరణం కనిపిస్తోంది. కానీ మళ్లీ కాల్పులు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది.

# ఏపీలో ఆమ్రపాలి.. తెలంగాణలో స్మితా.. వీరిపైనే ఇప్పుడు చర్చ అంతా..!



హైదరాబాద్,తెలంగాణలో మరోసారి భారీగా ఐఏఎస్‌లు బదిలీ అయ్యారు. 13 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో భాగంగా డైనమిక్ ఐఏఎస్ ఆఫీసర్ అయిన స్మితా సబర్వాల్‌కు కీలక పోస్టు దక్కింది. సేమ్ అదే పోస్ట్ ఏపీలో ఆమ్రపాలికి దక్కడంతో ఇప్పుడు వీరిద్దరిపైనే చర్చ నడుస్తోంది.ఇన్ని రోజులు తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ మెంబర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్మాల్ కొనసాగారు. అయితే.. తాజా బదిలీల్లో భాగంగా ఆమెకు యువజన సర్వీసులు, టూరిజం అండ్ కల్చరల్ సెక్రటరీగా నియమించారు. ఏపీలోనూ ఏపీ టూరిజం అథారిటీ సీఈఓగా ఆమ్రపాలికి బాధ్యతలు ఇచ్చారు. ఇప్పుడు ఇద్దరికి వేర్వేరు రాష్ట్రాల్లో సేమ్ పోస్టులు ఇవ్వడంపైనే ఇరు రాష్ట్రాల్లోనూ చర్చ జరుగుతున్నది.స్మితా, ఆమ్రపాలి ఇద్దరు కూడా డైనమిక్ ఆఫీసర్లు అనే పేరు ఉంది. నిత్యం ఏదో ఒక విషయంలో వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో స్మితా కీలక బాధ్యతల్లో కొనసాగారు. ఆ ప్రభుత్వం ఆమెకి పెద్దపీట వేసింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అంతగా ప్రాధాన్యం ఇవ్వలేదని ప్రచారం ఉంది. కేంద్ర సర్వీసులో ఉన్న ఆమ్రపాలిని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి రప్పించింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌తోపాటు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా నియమించారు. అయితే..ఈ ఇద్దరు ఆఫీసర్లు కూడా ఎక్కడ పనిచేసినా తమ దైన మార్క్ చూపిస్తారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.స్మితా సబర్వాల్ 2001 సివిల్ సర్వీసెస్ అధికారి. ఉమ్మడి రాష్ట్రంలో ఆమె వివిధ జిల్లాల్లో కలెక్టర్‌గా పనిచేశారు. ముఖ్యంగా మెదక్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న క్రమంలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. ఆ వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ తన టీంలోకి ఆమెను తీసుకున్నారు. ఏకంగా సీఎం సెక్రటరీగా స్మితాను అపాయింట్ చేశారు. దాంతో ఆమె సుదీర్ఘ కాలం పాటు ఆ పోస్టులో కొనసాగారు. చెప్పాలంటే పదేళ్ల పాటు ఆమె అదే పోస్టులో ఉన్నారు. అప్పటికే జిల్లాల్లో పనిచేసిన సందర్భంలోనే ఆమెకు ప్రజల్లో అభిమానం ఎక్కువగా ఉండేది. ఆమె అమలు చేసిన పథకాలకు, ఆమె నిర్ణయాలకు జిల్లాల వారీగా అభిమానులు ఉన్నారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. రేవంత్ సర్కార్ వచ్చాక ఆమెను ప్రాధాన్యత లేని ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా నియమించారు.ఇక.. ఆమ్రపాలి సైతం అంతకుముందు తెలంగాణలో వర్క్ చేశారు. వరంగల్‌తోపాటు మరికొన్ని జిల్లాల్లో కలెక్టర్‌గా కొనసాగారు. ఆమె కూడా వర్క్ చేసిన ప్రతి జిల్లాల్లోనూ తన ప్రతిభ చాటారు. ప్రత్యేక గుర్తింపు పొందారు. కలెక్టర్‌గా కొనసాగుతూనే ట్రెక్కింగులకు వెళ్లడం, ట్రెండీ థింగ్స్‌తో ట్రెండింగ్ ఆఫీసర్‌గా పేరు పొందారు. ఆ తరువాత జీహెచ్ఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో ఆమెను ఏపీకి కేటాయించారు. దీంతో తెలంగాణ నుంచి రిలీవ్ అయి ఆమె ఏపీలో జాయిన్ కావాల్సి వచ్చింది. ఇద్దరు ఆఫీసర్లు కూడా నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండేవారే. ఇద్దరికి కూడా లక్షల్లో ఫాలోవర్స్ ఉన్నారు. అయితే.. ఇప్పుడు అనుకోకుండా ఇద్దరికీ సేమ్ హోదా.. సేమ్ పోస్ట్ రావడంపై వారి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బీజేపీ,కాంగ్రెస్ పోటాపోటీ.. ఆ 75 స్థానాలే టార్గెట్

ముంబై:మహారాష్ట్రలో పార్టీల మధ్య పోరు నువ్వానేనా అన్నట్లుగా సాగుతోంది. రాష్ట్రంలో ఎన్నికల పర్వం తుదిఘట్టానికి చేరింది. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలోని 75 స్థానాలపైనే ప్రధాన పార్టీలు కన్నేశాయి. ఇంతకీ ఆ స్థానాలేంటి..? వాటినే పార్టీలు ఎందుకు టార్గెట్ చేశాయి..?మహారాష్ట్రలో ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. గెలుపు సాధించాలనే లక్ష్యంతో ప్రధాన పార్టీలు దూసుకుపోతున్నాయి. ఇక కోప్రి-పచ్‌పఖాడీ నుంచి సీఎం ఏక్‌నాథ్ షిండే నామినేషన్ దాఖలు చేశారు. షిండేపై ఉద్ధవ్ వర్గం నుంచి కేదార్ డిఘే పోటీ చేస్తున్నారు. బారామతి అసెంబ్లీ స్థానం నుంచి డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నామినేషన్ వేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇదే బారామతి నుంచి మాజీ సీఎం శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ పోటీ పడ్డారు. ఆ పోరులో సుప్రియా సూలే విజయం సాధించారు. ఇప్పుడు అజిత్ పవార్‌కు పోటీగా ఆయన తమ్ముడి కుమారుడు యుగేంద్ర పవార్‌ను బరిలోకి దింపారు. దీంతో బారామతి నియోజకవర్గం నుంచి మరోసారి కుటుంబ పోరుకు సిద్ధమైంది.లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీఏ, ఇండియా కూటములు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ మహారాష్ట్ర ఎన్నికలని చెప్పొచ్చు. అందుకే.. మహారాష్ట్రలో భారీ విజయం సాధించి.. ప్రజల మద్దతు తమకే ఉందని చాటిచెప్పేందుకు పార్టీలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా బీజేపీ, శివసేన, ఎన్సీపీతో కూడిన మహాయతి అదే ప్రయత్నం చేస్తోంది. మరోవైపు.. పార్టీల్లో చీలికలతో కోల్పోయిన అధికారాన్ని తిరిగి సాధించేందుకు కాంగ్రెస్, శివసేన (ఉద్ధవ్), ఎన్సీపీల కూటమి మహావికాస్ అఘాడీ ఉవ్విళ్లూరుతోంది. ఇదే క్రమంలో రాష్ట్రంలోని 75 స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీ కనిపిస్తోంది.2019లో ముంబయిలో 12 చోట్ల బీజేపీ, కాంగ్రెస్ తలపడగా.. ఇందులో ఒకటి మాత్రమే కాంగ్రెస్ గెలచుకుంది. ఆ ఎన్నికల్లో బీజేపీ, శివసేన కలిసి పనిచేశాయి. ఈసారి అదే శివసేన ఉద్ధవ్ వర్గం కాంగ్రెస్‌తో కలిసి ఉంది. దీంతో ఏ పార్టీకి ఏ మేరకు ఫలితాలు వస్తాయో తెలియకుండా ఉంది. అలాగే.. ఉత్తర మహారాష్ట్రలో గత ఎన్నికల్లో రెండు పార్టీలు 6 సీట్లలో తలపడ్డాయి. కాంగ్రెస్ రెండు చోట్ల మాత్రమే విజయం సాధించింది. ఇక మరాఠ్వాడాలో ఇరు పార్టీలు 10 సీట్లలో తలపడగా.. కాంగ్రెస్‌కు మూడు



స్థానాలు దక్కాయి. పశ్చిమ మహారాష్ట్రలో 7 సీట్లలో తలపడితే కాంగ్రెస్ రెండు స్థానాల్లో గెలిచింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ నేరుగా 66 స్థానాల్లో పోటీలో పాల్గొంటే.. బీజేపీ 50, కాంగ్రెస్ 16 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది.మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అయితే.. వీటిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు గట్టిగా తలపడుతున్నవి 75 సీట్లలోనే. ఇవి కూడా విదర్భ, పశ్చిమ మహారాష్ట్ర, కొంకణ్‌లలోనే అధికంగా ఉన్నాయి. ఒక్క విదర్భలోనే 47 చోట్ల బీజేపీతో కాంగ్రెస్ తలపడుతోంది. ఎంవీఏ కూటమితో పశ్చిమ మహారాష్ట్రలో 32 చోట్ల.. ఉత్తర మహారాష్ట్రలో 17 చోట్ల, మరాఠ్వాడాలో 19 చోట్ల, కొంకణ్‌లో 33 చోట్ల పోటీ పడుతున్నది. మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో ముఖ్యస్థానాలను టార్గెట్ చేసిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఏ మేరకు సక్సెస్ అవుతాయో చూడాలి!

## వాకింగ్ చేస్తుండగా న్యాయవాదిపై దాడి

హైదరాబాద్, ఖైరతాబాద్‌లో దారుణం చోటు చేసుకుంది. మార్నింగ్ వాక్‌కు వెళ్లిన న్యాయవాదిపై ఓ దుండగుడు కత్తితో దాడి చేశాడు. మొబైల్ లాక్కొని పారిపోయాడు. వివరాల్లో వెళ్తే.. న్యాయవాది కల్యాణ్ ఎప్పటిలాగే మార్నింగ్ వాక్ చేస్తుండగా అకస్మాత్తుగా గుర్తు తెలియని దుండగులు అతడిపై కత్తితో దాడి చేశారు. సెల్‌ఫోన్ లాక్కున్నారు. వారి నుంచి రక్షించుకునే క్రమంలో కల్యాణ్ చేతికి గాయమైంది. చికిత్స కోసం ఓ ప్రైవేట్ దవాఖానాలో జాయిన్ అయ్యారు. కల్యాణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com